# 15

# దేవుని కొరకు పనివారు

## (2 థెస్సలొనీకయులకు 3:6-18)

అనేకులకు పనియనేది చాలా అవసరమున్నది. మన దైనందిన అవసరములు తీర్చుకోడానికి మనము తప్పక పనిచేయవలెను. క్రొత్త నిబంధన పత్రికలు క్రైస్తవులను "పనివారుగా," "శ్రమపడువారిగా," "దాసులుగా," "బానిసలుగా," లేదా "సత్క్రియలను చేయువారిగా" వర్ణించుచున్నది. యేసు క్రీస్తు ద్వారా మనము పనివారమని క్రొత్త నిబంధన గ్రంథము ప్రత్యేకపరచి నొక్కి చెప్పుచున్నది. పనిని గూర్చి థెస్సలొనీకయాలో ఉన్న క్రైస్తవులకు వ్రాయబడిన సందేశమునుండి మనమే పరిజ్ఞానము పొందగలము? మనమాయన పనివారముగా ఉండునట్లు సహకరించగల దానిని తెలుసుకోవాలని దేవుడు కోరుకొనుచున్నాడు?

### పనియనేది దైవసంబంధమైన క్రియ (3:6-9)

పనిపట్ల దేవుని యొక్క వైఖరిని తమ నూతన జీవిత విధానములో భాగముగా స్వీకరించవలసినదని థెస్సలొనీకయాలోని నూతన క్రైస్తవులు ఆజ్ఞాపించబడ్డారు. ఈ నూతన క్రైస్తవులు పరలోకమందున్న నూతన యజమానిని సేవించుటనుబట్టి వీరికి దైనందిక పనియనేది ఒక ముఖ్యమైన ఆధిక్యతగాను, బాధ్యతగాను ఉంది.

మొదటిగా, వారికి దేవుని వాక్యము బోధించుట ద్వారా వారు పని యొక్క ముఖ్యత్వమును ఎరిగిరి. పౌలు వారికి యిలా వ్రాసాడు, "... మాకేమియు కొదువలేకుండునట్లు మేము మీకు ఆజ్ఞాపించిన ప్రకారము మీరు పరులజోలికి పోక, మీ సొంతకార్యములను జరుపుకొనుటయందును మీ చేతులతో పనిచేయుటయందును ఆశకలిగి యుండవలెననియు, మిమ్మును హెచ్చరించుచున్నాము" (1 థెస్సలొనీకయులకు 4:10-12). కేవలము గుడిలోనో లేదా ప్రత్యేకమైన పవిత్ర దినములలోనో మాత్రమే కాక వారెక్కడ పని చేసినను అక్కడ ప్రతి రోజు దేవుని ఆరాధించవచ్చు.

దేవుని కొరకు పనిచేయుటయనేది మెచ్చుకొనదగినది. కానీ, సర్వసృష్టికి ప్రభువైన వానిద్వారా పనివానిగా చేయబడుటయనే ఘనతను దేవుని కుటుంబములో ఉండుట ద్వారా వచ్చినటువంటి గొప్ప ఆశీర్వాదముగా చూడవలసినదైయుంది. మనము మనలను పూర్తిగా ఎరిగిన మరియు ప్రేమించుచున్న యజమానిని కలిగియున్నాము. పనియనేది అవసరమైయున్నది, అంతేకాక అది దేవుడిచ్చిన ఆశీర్వాదము!

రెండవదిగా, థెస్సలొనీకయులు, మాదిరి ద్వారా పనియొక్క ప్రాముఖ్యతను నేర్చుకొనిరి:

> ఏలాగు మమ్మును పోలి నడుచుకొనవలెనో మీకే తెలియును. మేము మీ మధ్యను అక్రమముగా నడుచుకొనలేదు; ఎవనియొద్దను ఉచితముగా ఆహారము పుచ్చుకొనలేదు; మేము మీలో ఎవనికిని భారముగా ఉండకూడదని ప్రయాసముతోను కష్టముతోను రాత్రింబగళ్లు

> పనిచేయుచు జీవనము చేసితిమి. మీరు మమ్మును పోలి నడుచుకొనవలెనని మమ్మును మేము మాదిరిగా కనుపరచుకొనుటకే యీలాగు చేసితిమి గాని, మాకు అధికారము లేదని చేయలేదు (3:7–9).

వాస్తవానికి ఈ ఉపదేశకులు రెండు పనులు చేయుచున్న వారైయుండిరి. ఒకటి వారిని వారు పోషించుకొనుటకు తమ స్వహస్తములతో పనిచేయుటయైయున్నది. రెండవ పని, ఎటువంటి డబ్బును తీసుకొనకుండా “ప్రతివానిని హెచ్చరించుచు, ధైర్యపరచుచు, సాక్ష్యమిచ్చుచు” ఈ నూతన క్రైస్తవులు ఈ పనిని వారి ఆత్మ సంబంధమైన అభివృద్ధి కొరకు చేయుచుండిరి (1 థెస్సలొనీకయులకు 2:11). వీటిలో ఒక పనిని చేయుటకు వారికి దేవుడు హక్కు యిచ్చియున్నాడు; దానివలన దైనందిక జీవితములో దేవుని పనివారముగా ఉండునట్లు నూతన క్రైస్తవులకు వారు నేర్పించిరి. దేవునికి పని చేయువారుగా ఉండుడి!

## కొంతమంది పనిచేయరు (3:10–12)

అందరూ పనిని గూర్చి మంచి వైఖరి కలిగియుండరు. కొందరు పనిని “అవసరమైన చెడుగని” పరిగణించగా; మరికొందరు దీనిని తప్పించుకోవాలని చూసిరి. కొందరు సోమరిగా కాలము గడుపుటను గూర్చి లేదా యితరుల యొక్క పనినిబట్టి జీవించుటను గూర్చి అతిశయపడుదురు. యిది క్రొత్త సమస్య కాదు. నేడున్న కొంతమంది ప్రజలవలే, థెస్సలొనీకయా సంఘములోని కొందరు పనిచేయుటకు యిష్టపడకుండిరి. వారి జీవితములు “అక్రమమైనవిగా” లేక “క్రమ శిక్షణలేనివిగా” వర్ణించబడినవి (3:6, 7, 11). యిక్కడ ఉపయోగించిన గ్రీకు పదము యొక్క సామాన్య అర్థమేమనగా, “సోమరిగానున్న.” ఈ ప్రజలు సోమరిపోతులైయుండి, చెడ్డ మాదిరిలను ఏర్పరిచిరి. దేవుని ఆజ్ఞల దృష్టిలో అటువంటి సోమరితనము పాపము.

ఏదిఏమైనప్పటికి మరియొక సమస్య ఏమనగా, ఈ సోమరి ప్రజలు కేవలము సంఘము యొక్క మాదిరిని మార్చివేయుటయే కాక వారు యితరుల యొక్క పనిని కూడ పాడుచేయుచున్నారు; యితరుల పనిలో జోక్యం చేసుకొనుచున్నారు. తమ పనిని తాము చూసుకోవలసినదిగా మరియు దానిని చేసుకొనవలసినదిగా ఈ నూతన క్రైస్తవులు బోధించ బడిరి (1 థెస్సలొనీకయులకు 4:11), కానీ ఈ సోమరులు యితరుల విషయాలలో జోక్యం చేసుకొనటంలో తీరిక లేనివారుగా ఉన్నారు. ఒక రకముగా చెప్పాలంటే “వారు పనిచేయుట లేదు, చుట్టూ తిరిగే పని చేస్తున్నారు.” వారు అనేకమంది పనులను తమ పనిగా కలిగి వారికి యిబ్బందిని కలిగించుచుండిరి; యితరులు చేస్తున్న మంచి పనిలో వారు జోక్యం చేసుకొనుచుండిరి.

అదేవిధముగా, నేడు పనిచేయక ఊరకే ఉన్నవారు యితరుల యొక్క పనులలో జోక్యం చేసుకొనుచూ అధిక ప్రసంగికులుగా ఉన్నారు. ఇది సోమరితనమంత పాపము. మనము పని చేస్తున్ననూ పని చేయకుండినను మనము యితరుల యొక్క పనిలో జోక్యం చేసుకొనకుండునట్లు జాగ్రత్తగా ఉండవలెను. స్పష్టముగా ఆలోచించినట్టయితే, మనము పనిచేయక ఊరకయే కూర్చున్నట్టయితే మనము యితరుల యొక్క పనిలో జోక్యం చేసుకునే అవకాశాలు పెరుగుతుంటాయి.

కొన్ని మత గుంపులవారు యితరుల యొక్క పనులను గూర్చి మరియు వారేమిచేయుచున్నారో

తెలుసుకొనవలసినదిగా ఈ విధమైన ప్రసంగికులను సూచిస్తున్నారు. కాని సాధారణముగా వారు దీనిని "యితరుల యోగక్షేమాలను చూచుట," "నూతన క్రైస్తవులకు సహకరించుట," "మందను కనిపెట్టుకొనియుండుట" అనే పేర్లతో పిలుస్తారు. జాగ్రత్తగా పరిశీలించిన తరువాత పనిని గూర్చి థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక సూచించుచున్నదేమనగా ఏ క్రైస్తవుడైన, చివరకు సంఘ పెద్దకూడ యితరుల యొక్క విషయాలలో జోక్యం చేసుకునే అధిక ప్రసంగిగా ఉండకూడదు. ఒకవేళ అది పాప సంబంధమైన విషయమై అందరికి తెలిసినట్టయితే, అది ఖచ్చితముగా జోక్యం చేసుకొనవలసిన విషయం, క్రైస్తవులు యితరుల యొక్క పనులలో జోక్యం చేసుకొనులాగున వేగువారిలా ఉండకూడదని దేవుడు కోరుచున్నాడు. దానికి బదులు మనము మన సొంత పనిని చూసుకొనుటను నేర్చుకొనవలెను మరియు యితరులు కూడు వారి పనిని వారు చేసుకొనుచూ యితరులు పనులలో జోక్యం చేసుకొనకుండా ఉండే మంచి పనిని ప్రోత్సహించవలెను.

మన పని దేవుని పనిగా ఉండవలసినదైయున్నది! క్రైస్తవులైన బానిసలకు పౌలు సూచించినట్టు, "ప్రభువువలన స్వాస్థ్యమును ప్రతిఫలముగా పొందుదుమని యెరుగుదురు గనుక, మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మనస్ఫూర్తిగా చేయుడి, మీరు ప్రభువైన క్రీస్తుకు దాసులై యున్నారు" (కొలొస్సయులకు 3:23). ప్రభువు కొరకు పని చేయుడి!

### పనిచేయనివారు బహిష్కరించబడాలి (3:13-15)

సంఘములోనివారు పని చేయుటకు తిరస్కరించినట్టయితే ఏమి చేయవచ్చు? బైబిల్ యొక్క సాధారణమైన జవాబు ఏమనగా: "ఎవడైనను – పని చేయనొల్లని యెడల వాడు భోజనము చేయకూడదని మీకు ఆజ్ఞాపించితిమి గదా" (3:10బి). సోమరిపోతులను పోషించకుడి! "అతని కనిపెట్టి అతడు సిగ్గుపడు నిమిత్తము అతనితో సాంగత్యము చేయకుడి" (3:6, 14)! వారితో స్నేహము చేయకండి! వారిని మీ ఆరాధన కార్యక్రమాలకు ఆహ్వానించకండి! వారిని మీ సహవాసములోనికి చేర్చుకొనకండి! వారితో మీ భోజనమును పంచుకొనకుడి! యిదియే ఆ అంశం పై దేవుని సందేశం.

సోమరిగా ఉన్నవారితో ఈ విధముగా వ్యవహరించుట కఠినముగా కనిపించవచ్చు. కానీ ఈ విధముగా వ్యవహరించుటలోని ఉద్దేశము, వారిని పస్తులుంచుటకైనది కాదు. ఇది వారు దేవునివలే మరియు ఆయన ప్రజలవలె ప్రవర్తించుటలేదని వారికి తెలియజేయుటకు. కానీ వారు ఆయన జీవ మార్గమునుండి వారికివారే వైదొలగిరి. వారు ఈ విధముగా ప్రవర్తించునప్పుడు వారియెడల విశ్వాసులైన సహోదరి మరియు సహోదరులుగా వ్యవహరించుట అంగీకారమైనది కాదు. వారి సోమరితనము ఎంత సిగ్గుపడే విషయమో వారు తప్పక చూడవలెను. బోధించుట ద్వారా, హెచ్చరించుట ద్వార, మరియు మంచి మాదిరిలను ఉంచుట ద్వారా, తోటి క్రైస్తవులు భక్తిహీనులైన సహోదరులకు వారి సొంత పనిని చూసుకొనుచు పనికి పోవునట్లుగా వారికి సహకరించవచ్చు.

దేవుని కుటుంబములోనివాడు దేవుని క్రమశిక్షణలో పాల్గొనును. ఒకవేళ సోమరులైన సహోదరులు ఈ క్రమశిక్షణను అంగీకరించకుండినట్టయితే వారు దేవుని ఆశీర్వాదములను పోగొట్టుకొందురు. మన క్రియలు ఆచరణ రూపములో ప్రతిబింబించవలెను. అప్పుడు

అవిధేయులైనవారు పనిచేయుటలోని ప్రాముఖ్యతను మరియు దేవుని క్రమశిక్షణను తిరస్కరించుట యొక్క ప్రమాదమును చూసెదరు. వారు మారుమనస్సు పొందినను పొందకపోయినను, యితరుల యొక్క పనులలో జోక్యం చేసుకొనుట మానుకొనవలెను మరియు పనిచేయ ప్రారంభించవలెను; అయితే వారి ప్రవర్తనవలన కలుగు ప్రమాదమును గూర్చి వారికి ఏ సందేహము లేదు.

పనిచేయనివారు వారి జీవితములను మరియు వైఖరిని మార్చుకొనుటకు మన సహాయం అవసరం. పనిని గూర్చి దేవుని సంకల్పమును తెలియజేస్తూ, మన పనులవలన వారికొక మాదిరిని చూపిస్తూ, మరియు వారి అవిధేయ ప్రవర్తన పర్యవసనాలను గూర్చి వారికి హెచ్చరిస్తూ మనము వారికి సహాయం చేయవచ్చు.

### ముగింపు

క్రైస్తవులకు సమస్త పనులు దేవుని పనులే! యింటియందు మరియు పనిలోను, రెండింటిలోను మనము చేయుదానంతటిలోను దేవుడు యజమాని, ఉద్యోగి, మరియు బాస్. ఎందుకనగా ఇది దేవుని పని, దేవుని కొరకు చేయబడినది, అది ప్రత్యేకమైనది, పరిశుద్ధమైనది మరియు పవిత్రమైనది. ఇది ప్రాముఖ్యమైనది. మంచి పని చేయుటయనేది పరిపూర్ణులైన క్రైస్తవులకు గురుతు.

సోమరులైన క్రేతీయులు "సత్క్రియలయందాసక్తిగలవారిగా," "సత్‌క్రియలను శ్రద్ధగా చేయుచూ," మరియు "నిష్ఫలులు కాకుండు నిమిత్తము అవసరమునుబట్టి సమయోచితముగా సత్‌క్రియలను చేయువారుగా ఉండమని" చెప్పబడ్డారు (తీతు 2:14; 3:8, 14). ఇది ప్రతి ఒక్కరికి విలువైన ఉపదేశం.

మన పనిలో మనము బాగా పనిచేసినప్పుడు, మనము దేవునికి విధేయులమైయుండుటయే కాకుండా, దేవునికి ఫలభరితముగా ఉంటూ, ఒక మంచి మాదిరిని కనుపరుస్తున్నాము. మన యజమాని మన మంచి క్రియలనుబట్టి ఘనపరచబడును. ప్రతి రోజు ఆయన మార్గములో పనిచేస్తూ దేవునిని సేవించి ఘనపరచుదము రండి!